GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ■ HYDERABAD ■ BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

## మే 15 నుంచి మూడు రాష్ట్రాలలో అడ్మిషన్ కౌన్సెలింగ్

గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశానికి గాను అఖిల భారత స్థాయిలో నిర్వహించిన గీతం అడ్మిషన్ టెస్ట్ - 2017 ఫలితాలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు గురువారం తేది: 04-05-2017 న విశాఖపట్నంలో విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా 48 పట్టణాలలో ఏప్రిల్ 16 నుంచి 30 వ తేది వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు 75 వేల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 88శాతం మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని వైస్-ఛాన్సలర్ తెలిపారు.

**టాప్ ర్యాంకర్లకు ఫీజు లో రాయితీ:**

గీతం ప్రవేశ పరీక్షలో ఇంజనీరింగ్ ప్రవేశాలకు సంబంధించి మొదటి ర్యాంకు భాష్యం జూనియర్ కళాశాల కు చెందిన గోరంట్ల జయంత్ హర్ష (గుంటూరు) సాధించారు. తిరుమల జూనియర్ కళాశాలకు చెందిన బి.సాయి సూర్య (రాజమండ్రి) 2వ ర్యాంకు, శశి వెలివెన్ను కళాశాలకు చెందిన బి. శ్రీ చరణ్ (పశ్చిమ గోదావరి) 3వ ర్యాంకు, తిరుమల జూనియర్ కళాశాల విద్యార్థి ఎల్.ఆదిత్య (రాజమండ్రి) 4వ ర్యాంకు, శ్రీ చైతన్య విద్యార్థి పి.రోహిత్ (హైదరాబాద్) కు 5వ ర్యాంకు, నారాయణ కళాశాల విద్యార్థి ఎస్.జి.గుప్తా (హైదరాబాద్) కు 6వ ర్యాంకు, శశి వెలివెన్ను విద్యార్థి ఎ.తేజమణిరాజ (పశ్చిమ గోదావరి) 7వ ర్యాంకు, తిరుమల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు బి.యశ్వంత్ మణి, కె.లలిత్ శ్రీనివాస్ (రాజమండ్రి) లకు 8, 9 ర్యాంకులు, శశి వెలివెన్ను విద్యార్థి జి.మోహన్ రఘు (పశ్చిమ గోదావరి) కు 10వ ర్యాంకు లభించాయని వైస్-ఛాన్సలర్ ప్రకటించారు.

మొదటి 10 ర్యాంకర్లకు వారి ప్రతిభకు గుర్తింపుగా గీతం ఇంజనీరింగ్ ప్రవేశాలలో పూర్తి ఫీజు రాయితీ, తరువాతి 90 ర్యాంకర్లకు 50 శాతం ఫీజు రాయితీ ఇస్తామని అన్నారు. బిటెక్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో ప్రవేశం పొందే విద్యార్థులకు 75 వేల రూపాయలు స్కాలర్‌షిప్ లభిస్తుందని ప్రకటించారు. బి.ఫార్మశీ లో ప్రవేశం పొందే విద్యార్థులకు 75 వేల రూపాయల స్కాలర్‌షిప్, ఎమ్.ఫార్మశీ లో ప్రవేశం పొందే విద్యార్థులకు లక్ష 50 వేల రూపాయల స్కాలర్‌షిప్, అలాగే ఎమ్.టెక్ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు 70 వేల రూపాయల స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. గేట్ లో అర్హత సాధించిన విద్యార్థులు, ఎమ్.టెక్ లో నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు.

**మే 15 నుంచి 18వ తేది వరకు అడ్మిషన్ కౌన్సెలింగ్:**

ప్రవేశ పరీక్ష రాసిన వారిలో 30 వేల మందికి మొదటి దశ కౌన్సెలింగ్‌కు అనుమతిస్తున్నామని వైస్-ఛాన్సలర్ ప్రకటించారు. మే 15 వ తేది నుంచి 18వ తేది వరకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ గీతం ప్రాంగణం, హైదరాబాద్ సిటీ మరియు బెంగళూరు గీతం ప్రాంగణంలలో ఏర్పాటయ్యే ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కేంద్రాలలో అడ్మిషన్లు నిర్వహిస్తామని వైస్-ఛాన్సలర్ తెలిపారు. దీనికి సంబంధించిన కాల్ లెటర్‌లను గీతం వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. గీతం విశ్వవిద్యాలయం బెంగళూరు క్యాంపస్‌లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు 25 శాతం సీట్లను ఏటా కేటాయిస్తున్నామని వైస్-ఛాన్సలర్ తెలిపారు.



(త్రిప్పి చూడుము)

**గీతం 'వర్సిటికి నాక్ ఎ+ గ్రేడ్:**

గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) ఈ ఏడాది సమీక్షించి విద్యా ప్రమాణాల పై ఎ+ గ్రేడ్‌ను ప్రకటించిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలిపారు. దేశంలో ఎ+ గ్రేడ్ లభించిన అతి తక్కువ విశ్వవిద్యాలయాలలో గీతం ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రముఖ ఐటి సంస్థ టిసిఎస్ తో ఇటీవల అవగాహనా ఒప్పందాన్ని కుదర్చుకున్నామని తద్వారా విద్యార్థులకు రిమోట్ ఇంటర్న్‌షిప్‌లో ప్రాధాన్యతతో పాటు విద్యార్థుల రీసెర్చ్ ప్రాజెక్టులకు టిసిఎస్ అవార్డులు లభిస్తాయని, నూతన అంశాలపై గీతం అధ్యాపకులకు, విద్యార్థులకు టిసిఎస్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుందని వెల్లడించారు. ఇంజనీరింగ్ తదితర కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు విదేశీ భాషలపై ప్రత్యేక బోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, గత ఏడాది దాదాపు 11 వందల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు జర్మన్ భాషా శిక్షణకు ఆసక్తి కనబరిచారని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి 2016-17 విద్యా సంవత్సరంలో 2500 మంది విద్యార్థులకు ఉద్యోగవకాశాలు లభించాయని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు. దాదాపు 200 ప్రముఖ కంపెనీలు ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయని తెలిపారు. ప్రఖ్యాత మైక్రోసాఫ్ట్ సంస్థ గీతం విశ్వవిద్యాలయం నుంచి 14 మంది విద్యార్థులను 10 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక చేయటం, టిసిఎస్ ఆర్ అండ్ డి విభాగానికి గీతం విద్యార్థులు ఎంపిక కావటం విశేషమని తెలిపారు.

**వృత్తి విద్యా కోర్సులలో మేజర్స్‌తో పాటు మైనర్స్:**

గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్ కోర్సులతో పాటు సైన్స్ ఇతర సామాజిక శాస్త్రాలకు సంబంధించిన కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు తాము ఎంపిక చేసుకున్న మేజర్స్‌తో పాటు మైనర్స్ చదివే అవకాశం కల్పించనున్నామని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు. ప్రవేశం పొందిన కోర్సులలో మొదటి సంవత్సరం 7.0 సిజిపిఏ మార్కులు పొందిన విద్యార్థులకు ఈ అవకాశం లభిస్తుందన్నారు. ఈ విధానం వల్ల ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థి మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్, కంప్యూటర్స్, సంగీతం వంటి ఇతర మైనర్ కోర్సులను ఎంపిక చేసుకుని వాటిలో ఉత్తీర్ణత సాధిస్తే ఆ మార్కులను ప్రధాన కోర్సు మార్కులకు కలుపుతామని వివరించారు.

విలేకరుల సమావేశంలో గీతం విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్, అడ్మిషన్ల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర, డిప్యూటి డైరక్టర్ డాక్టర్ నారాయణ రావు, అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**తేది: 04-05-2017,** ఎన్.వి.నరసింహం

**విశాఖపట్నం.** పత్రికా సంబంధాల అధికారి